కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 06 నవంబర్ 2025

## రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు

### 8 గంటల పాటు కొనసాగిన సోదాలు



**రాజంపేట, నవంబర్5 ప్రభాతవార్త**

రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకార్యాలయం పై ఏసీబీ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏసీబీ దాడుల్లో భాగంగా అన్నమయ్య జిల్లాలో రాజంపేట కార్యాలయం పై ఉదయం 11:45 గంటలకు ఏసిబి అధికారులు వచ్చారు. కడప ఏసిబిసిఐ నాగరాజు ఆధ్వర్యంలో 9 మంది సిబ్బంది వచ్చారు. కార్యాలయం కి వస్తూనే తలుపులు మూసేశారు. సిబ్బంది వద్ద నుంచి మొబైల్ లు తీసుకున్నారు. అనంతరం సుదీర్ఘంగా రికార్డులను తనిఖీ చేశారు. ఎనిమిది గంటల పాటు సోదాలు జరిగాయి. రాత్రి 7:45 గంటల సమయంలో ఏసీబీ సీఐ నాగరాజు విలేకరులతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోదాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అక్రమ రిజిస్ట్రేషన్లు, నిబంధనలకు విరుద్ధంగా లావాదేవీలు జరిగాయి, అక్రమాలకు పాల్పడ్డారా అన్న అంశంపై సోదాలు కొనసాగినట్టు తెలిపారు. గురువారం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు. ఏసీబీ దాడుల సమయంలో సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసులు సెలవులో ఉన్నారు. ఏసీబీ సోదాలలో ఈమధ్య జరిగిన లావాదేవీల పై సోదాలు జరిగాయా,గతంలో కూడా అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగిన వాటిపై పరిశీలన జరిగిందా అన్న విషయం స్పష్టత రావాల్సి ఉంది. అధికారులకు రాతపూర్వకంగా ఏమైనా ఫిర్యాదు వెళ్లాయా అన్న విషయం కూడా నేడు తేలనుంది.

## అంగరంగ వైభవ కోటి దీపోత్సవ కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లి : నవంబర్ 05 ప్రభాత వార్త**



కోటి దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

మండలం కేంద్రంలోని విశ్వభారతి పాఠశాల సమీపంలో వెలసిన శ్రీ సర్వ మంగళ దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా కోటి దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని మండల చుట్టుపక్కల నుంచి స్రీలు తరలివచ్చి కోటి దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. దాదాపుగా 500 పైచిలుకు భక్తులు పాల్గొని దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరి స్వామి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు ఓబులేశ్వరమ్మ, చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు మోహన్ రెడ్డి, భూదేవమ్మ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# రూ. 300 కోట్లతో జల్జీవన్ మిషన్ ద్వారా తాగునీటి అందిస్తాం







**లక్కిరెడ్డిపల్లి; నవంబర్ 05 ప్రభాతవార్త**

రూ 300 కోట్లతో జల్జీవన్ మిషన్ పథకం ద్వారా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు తాగునీటి అందిస్తామని రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కస్తూరి రాజు గారి పల్లె పంచాయతీ దేవలంపల్లిలో మాజీ డిసిసిబి చైర్మన్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి , ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెదేపా కార్యకర్తల ఆత్మీయ సమావేశ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ముందుగా తెదేపా కార్యకర్తలు నాయకులు మంత్రికి క్రేన్ సహాయంతో గజమాలవేసి ఊరేగింపుగా తీసుకొని వచ్చి చాగల గుట్టపల్లిలో వెలసిన గంగమ్మ ఆలయంలో అమ్మవారికి, దేవలంపల్లె లో కొలువై ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో చెన్నకేశవ స్వామి కి పూజలు చేశారు అనంతరం మంత్రి సభలో మాట్లాడుతూ రూ 300 కోట్లతో జల్జీవన్ మిషన్ పతకం ద్వారా తాగునీటిని అందించేందుకు ఈనెల 11, 12 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా చిన్నమండెంలో శంకుస్థాపన కార్యక్రమం చేపడతామన్నారు. 2027 సంవత్సరం నాటికి రాష్ట్రంలో రాయచోటి నియోజకవర్గాన్ని జల్జీవన్ మిషన్ ద్వారా తాగునీటి సమస్య ఎప్పటికీ తలెత్తకుండా చూస్తామన్నారు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మొదటిసారిగా రాయచోటి నియోజకవర్గానికి జల్జీవన్ పథకం తీసుకొస్తున్నామన్నారు తద్వారా నియోజకవర్గంలోని 854 గ్రామాలకు గానూ శాశ్వతంగా 300 ట్యాంకులను ఏర్పాటుచేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం శ్రీకారం చూపుతానన్నారు. అలాగే రోల మడుగు నీటిని ఆ ఏరియాలో 50 గ్రామాలకు నీరు సరఫరా అయ్యేలా చేయమని చెప్పారన్నారు వైకాపా ప్రభుత్వంలో వెలుగులు నీటిని గ్రామాలకు సరఫరా చేసేందుకు సక్రమంగా కాలువలు తీయగానే రాయచోటి నియోజకవర్గ రైతాంగానికి నీటి సమస్య ఏర్పడిందన్నారు. ప్రస్తుతం రామాపురం లక్కిరెడ్డిపల్లి గాలివీడు మండలాల్లోని అన్ని చెరువులకు వెలుగులు కాలవధార నీరు వచ్చేందుకు కాలువలను మరమ్మతులు చేయించి నీరు వచ్చేలా చేస్తానన్నారు. మొత్తం రాయచోటి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు నీటి వసతి కల్పించి సస్యశ్యామలంగా చేస్తానన్నారు గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో శ్రీకాంత్ రెడ్డి రూ ఏడు కోట్ల రూపాయలతో హంద్రీనీవా కాలువ ద్వారా శ్రీనివాసపురం రిజర్వాయర్ నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టి తన తండ్రి పేరు ఉండాలి అనే కారంగానే ఆ రిజర్వాయర్ని పనులు జరగకుండా ఆపేశారన్నారు. గడచిన ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం శ్రీనివాసపురం రిజర్వాయర్ కింద 25 ఎకరాల సాగునీరు అందు ఉన్నప్పటికీ అక్కడ చూసిన పాపను పోలేదు అన్నారు. ప్రస్తుతం రూ 400 కోట్లతో శ్రీనివాసపురం మండిపల్లి నాగిరెడ్డి రిజర్వాయర్ కు టెండర్లు పిలిచారనీ దానిద్వారా 25 వేల ఎకరాల భూమి సాగు అవుతుందన్నారు వచ్చే రెండు మూడు నెలల్లో రిజర్వాయర్ పనులకు టెండర్లు వేస్తున్నారన్నారు కూటమి పర్వతం ఏ పని మొదలుపెట్టిన పూర్తిస్థాయిలో అభివృద్ధి పదంగా నడిపిచ్చి ప్రతి పని పూర్తి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 16 నెలలకే రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 175 నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అన్నారు. వైకాపాను ప్రతిపక్ష హోదా కూడా లేకుండా జగన్మోహన్ రెడ్డి పార్టీని నూకలు చెల్లే విధంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి బాటలో రాష్ట్రాన్ని నడిపిస్తుందన్నారు గత ఐదేళ్లలో వైకాపా చేసిన అన్యాయాలు అక్రమాలను చూసి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పారంటూ ఈ 16 నెలల్లో కూటం ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో కంపెనీ అనంతపురం జిల్లాలో మంజూరు అయితే దానిని జగన్ మోహన్ రెడ్డి వినియోగించుకోక పోవడంతో బెంగళూరుకు తరలి వెళ్ళిపోయిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ 10 లక్షలు పెట్టుబడి పెట్టిన ఘనత ఎవరికైనా ఉందంటే అది ఒక్క చంద్రబాబునాయుడికి సాధ్యపడిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చెప్పిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు అన్ని విధాల ఆదుకుంటున్నామన్నారు. కొన్ని రాష్ట్రాల్లో పింఛన్ రూ రెండు వందలు ఇస్తుంటే మన రాష్ట్రంలో రూ 4000 నుంచి రూ 25000 వరకు పింఛన్ పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు ఈ పింఛన్ పంపిణీ చేస్తుండడంతో పింఛన్దారుల మొహంలో ఆనందం చూస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఉన్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అమలు చేశామన్నారు. 64 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేశామన్నారు. అనంతరం లకిరెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి పోల్ రెడ్డి సుబ్బారెడ్డి అనుచరులు దాదాపు 100 కుటుంబాలు వైకాపా నుంచి మంత్రి సమక్షంలో తెదేపా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు మదన్మోహన్, రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ ఎర్రగుల్ల పెద్ద రెడ్డయ్య యాదవ్ కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ భాష మార్కెట్ కమిటీ చైర్మన్ లు అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి షఫీ నాయక్ సింగిల్ విండో ప్రెసిడెంట్ దేవేంద్రారెడ్డి మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి మైన మండల మైనారిటీ యువనాయకుడు షేక్ ఆరిఫ్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొండూరు వెంకటరామరాజు, మాజీ ఎంపీటీసీ రాజేంద్రరెడ్డి యాగంటి పాపయ్య దండే శ్రీనివాసులు యలమకూరి విజయ బాస్కర్ వాసుదేవుడు, మాజీ కో ఆప్షన్స్ సభ్యులు అజ్మతుల్లా, బీసీ నాయకులు తుమ్మల మల్లీ, వెంకట్రాంరెడ్డి తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సేవలు ప్రజలకు దగ్గర చేసేందుకే ప్రత్యేక శిబిరాలు

**రాజంపేట, నవంబర్ 5 ప్రభాతవార్త**



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

పిజిఆర్ఎస్లో ప్రజల నుంచి సమస్యల పరిష్కారం కోసం వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించడంతోపాటు, పారదర్శకంగా కచ్చితంగా పనిచేసేందుకే జిల్లావ్యాప్తంగా ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడించారు. బుధవారంరెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకోసమే జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్లలో ప్రత్యేక శిబిరాలను నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నందలూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలో మూడు ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లాలో ప్రతి సోమవారం పి.జి.ఆర్.ఎస్ కు అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జిల్లా వ్యాప్తంగా రాజంపేట, మదనపల్లి, రాయచోటి మూడు డివిజన్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా ప్రజలు సమర్పించిన ఫిర్యాదులు ఏ స్థితిలో ఉన్నాయని, పెండింగ్లో ఉన్న ఫిర్యాదులపై స్పష్టత సాధించడం ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా వినడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ శిబిరాలలో సంబంధిత మండల తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు, ఇతర రెవిన్యూ విభాగ అధికారులు పాల్గొని ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు సమర్పించిన సమస్యలలో భూమి యాజమాన్య హక్కులు, రికార్డు దిద్దుబాట్లు, వారసత్వ కేసులు, భూ సర్వేలు, హక్కుల పత్రాలు (పాస్ పుస్తకం) వంటి అంశాలు ప్రధానంగా ఉండగా, ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా సంబంధిత విభాగాధికారులకు ప్రతి ఫిర్యాదు పురోగతిని పీజీ ఆర్ఎస్ పోర్టల్ లో సమయానికి అప్డేట్ చేయాలని, ప్రజలకు వారి ఫిర్యాదు పరిష్కార స్థితి పై సమయానుకూల సమాచారం అందించే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన, నందలూరు తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల భూముల సమస్యల పరిష్కారమే ధ్యేయం : సబ్ కలెక్టర్ కళ్యాణి

**తంబళ్లపల్లె నవంబర్ 5. ప్రభాతవార్త ః**



మండలంలో దీర్ఘకాలిక రైతుల భూముల సమస్యల పరిష్కారానికి తంబళ్లపల్లి రెవెన్యూ కార్యాలయంలో బుధవారం సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, తాసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి బుధవారం తంబళ్లపల్లె తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో తాసిల్దార్ శ్రీనివాసులు రెవిన్యూ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి పాల్గొని మండలంలోని రైతులు మండలంలో దీర్ఘకాలికంగా నిలిచిన భూ సమస్యలు, రీసర్వేలో జరిగిన పొరపాట్లు, ఇంకా పలు రకాల భూ సమస్యలపై గ్రామ సభలోనే రైతులు, అధికారులతో విచారణలు నిర్వహించి అక్కడికక్కడే పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కార వేదిక కోసం 112 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సబ్ కలెక్టర్ ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సమస్యలపై అధికారి యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కార్యాలయాల చుట్టూ తిప్పుకోరాదని నిర్దేశిత కాల పరిమితిలో పనులు జరగాలని సూచించారు. రైతులు సైతం అధికారులకు సహకరించి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని హితవు పలికారు. అనంతరం 107 మంది రైతులకు జాయింట్ ఎల్ పి ఎం, పొజిషన్ సర్టిఫికెట్లు, ముటేషన్ ట్రాన్సాక్షన్ కరక్షన్స్, లేట్ రిజిస్ట్రేషన్ బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు, ఎకనామిక్ వీకర్ సెక్షన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ఆర్ ఓ ఆర్ అప్పీళ్లు పై విచారణ తో పాటు పరిష్కార మార్గాలకు మార్గం సుగమం చేశారు. తంబళ్లపల్లె మండలంలో దశాబ్దాలుగా పరిష్కారం కాని రెవెన్యూ సమస్యలు పరిష్కారం కావడంపై సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, తాసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ అధికారుల ను గ్రామసభలోని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నవీన్, రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగ తగిలి వ్యక్తి మృతి



**కాశినాయన :నవంబర్ 5 ప్రభాతవార్త**

పొలంలో కి వస్తున్న అడవి జంతు వుల భారీ నుండి పంటలు కాపాడుకునే ప్రయత్నం లో వేసిన విద్యుత్ తీగలు తగిలి వరికుంట్ల జయన్న అనేవ్యక్తి మృతి చెందారు.కాశినాయన మండలం వరికుంట్ల గ్రామానికి చెందిన వరికుంట్ల జయన్న అనే వ్యక్తి తన పొలంలో అడవి జంతు వుల నుండి పంటలు కాపాడుకునేం దుకు బీడు భూమిలో గుంతలుతీసి కట్టలు ఏర్పాటు చేసి,విద్యుత్ తీగలు తగిలించే క్రమంలో విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసు లకు బంధువులకు సమాచారం అందించారు. ఈవిషయమై కాశినాయన పోలీసులకు బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు వచ్చి పరిశీలించారు. మరిన్ని వివరాలు తెలియాలసి వుంది

## ప్రజాదర్బార్ మంత్రి మండిపల్లి



**చిన్నమండెం నవంబర్ 05 ప్రభాత వార్త:**

బుధవారం రోజు ఉదయం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్సీ ఎస్టీ సమస్యలపై నిరక్ష్యం వహిస్తున్నారని జెసి కి వినతి

**పీలేరు నవంబర్ 5 ప్రభాతవార్త:**

మండలంలోని కేవీ పల్లి ఎంపీడీవో కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ను జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు తో కలిసి మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య కలిసి కె. వి పల్లి మండలంలో తహసిల్దార్ ఎస్సీ, ఎస్టీ సమస్యలపై నిరక్ష్యం వహిస్తున్నారని అదేవిధంగా గర్నిమిట్ట గ్రామంలో సర్వేనెంబర్ 1140 లో బైనేని మాదిగపల్లి వాసులకు 50 సెంట్లు ప్రభుత్వ భూమిని స్మశాన వాటికి కేటాయించడం జరిగిందని ఆ స్థలాన్ని మరియు ప్రభుత్వ భూమిని 5.30 సెంట్ల భూమిని అదే గ్రామానికి చెందిన చింతమాకులపల్లికి చెందిన ఓ వ్యక్తి కబ్జా చేసి ఫినిషింగ్ వేసి కూసాలు నాటారని పలుమార్లు తహసిల్దార్కి ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని ఫిర్యాదు చేయడంతో, తహసిల్దార్ నరేంద్రను జేసి అడగడంతో పొంతన లేని సమాధానం చెప్పడంతో తహసిల్దార్ నరేంద్రపై ఆగ్రహం వ్యక్తం చేశరు. కూసాలు తొలగించాలని తహసిల్దారుకి ఆదేశించడం జరిగిందని, అదేవిధంగా మండల స్థాయిలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని మరియు పౌరహక్కుల దినోత్సవాన్ని మండల తహసిల్దార్ మండలంలోని ఎస్సీ ఎస్టీ సంఘాలతో సంప్రదించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ తూతూ మంత్రంగా జరుపుతున్నారన్నారు. జెసి స్పందించి సకాలంలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వగళ్ల ఆంజనేయులు, అశోక్ కుమార్, నాగార్జున, హాస్టల్ చంద్ర, బాబు తదితరులు పాల్గొన్నారు.



# కోటి దీపోత్సవం జ్వాలా తోరణం





**బద్వేల్ అర్బన్ నవంబర్ 05 ప్రభాతవార్త :**

బద్వేల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వెలసిన శ్రీ శ్రీ కనకదుర్గ దేవి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని బుధవారం పౌర్ణమి సందర్భంగా కోటి దీపోత్సవం కార్యక్రమాన్ని ఆలయ పూజారి ప్రదీప్ కుమార్శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు, జ్వాలాతోరణం కార్యక్రమాన్ని అర్బన్ సీఐ లింగప్ప, సబ్ జైల్ సూపరెడెంట్ శ్రీహరి, మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు. సబ్ జైల్ సూపర్డెంట్ శ్రీహరి, పబ్బతి చంద్రశేఖర్, వడ్లపూడి నాగభూషణం, ఊరింబిండి అశోక్ కుమార్ రెడ్డి, మనోహర్ రెడ్డి, బీరం రవిశంకర్ రెడ్డి తో పాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలతో పాటు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూజేడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్, సర్కులేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ శ్రీధర్ లాయర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఇండియన్ పెట్రోల్ బంక్ ఏజెన్సీ రామకృష్ణ, మదళ్లపల్లె సునీల్ కుమార్, ఉపాధ్యాయుడు విజయ్ భాస్కర్ రెడ్డి, కొలపర్తి శివరామకృష్ణ పత్తి రాము, అమ్మ డ్రైవింగ్ స్కూల్ కాలువ నాగరాజా, దర్శి వెంకటేశ్వర్లు, గొల్లమందల వేణుగోపాల రామకృష్ణ,కాలువ నాగరాజా, గొల్లమందల వేణుగోపాల రామకృష్ణ మదళ్లపల్లె వాసుతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వైభవంగా శివపార్వతుల కళ్యాణం





శివపార్వతుల కళ్యాణ దృశ్యం

పటువస్త్రాలు సమర్పిస్తున్న జగన్మోహన్ రాజు

**రాజంపేట, నవంబర్5 ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రం అతిరాలలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం స్వామి కళ్యాణోత్సవానికి తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్రాజు పట్టు వస్త్రాలను సమర్పించారు. చమర్తికి పూర్ణకుంభంతో ఆలయ పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఆలయ కమిటీ ఆలయ పురోహితులు శివపార్వతుల కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శివనామస్మరణతో పుణ్యక్షేత్రం మార్మోగింది. కార్తీక పవిత్ర స్థానాలను బాహుద నదిలో భక్తులు ఆచరించారు. వేలాదిగా అత్తిరాలకు భక్తులు పోటెత్తారు. అనంతరం అక్కడ భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జగన్మోహన్ రాజు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో హత్యరాల దేవస్థానం చైర్మన్ పూల నాగమణి, నరసింహులు, కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, ఆలయ ఈవో, పూజారులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న 6 మంది అరెస్ట్

- రూ.6.28లక్షలు నగదు, 8 సెల్‌ఫోన్లు, 4 పాసుపుస్తకాలు స్వాధీనం



ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 5, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పట్టణంలో క్రికెట్ బెట్టింగ్‌పై పక్కా సమాచారం అందడంతో బుధవారం 6 మంది ముద్దాయిలను అరెస్టు వారి వద్ద నుంచి 8 సెల్‌ఫోన్లు, 4 పాసు పుస్తకాలతో పాటు రూ.6.28లక్షలు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఠా కార్యకలాపాల గురించి డీఎస్పీ భావన మరియు ఇన్‌స్పెక్టర్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా చేయడం జరిగింది. ఈ క్రమంలో ఈ నెల 3వ తేదీ చాపాడు మండలం చిన్న గురవలూరు గ్రామానికి చెందిన పెద్ద మల్ల జగన్ తన ద్వారా బెంగళూరు కేంద్రంగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠా వారు ఆన్‌లైన్ ట్రేడింగ్ కోసం తమకు కరెంటు అకౌంట్లు కావాలని చెప్పి తన ద్వారా వివిధ బ్యాంకులలో అకౌంట్ తెచరి తద్వారా బెట్టింగ్ నిర్వహిస్తూ ఉండి అవి ఫ్రీజ్ కాగా మరిన్ని అకౌంట్లు కావాలని అడగ్గా అందుకు ఫిర్యాది సహకరించినందున అతనిపై దాడి చేసి ఏటీఎం కార్డు లాక్కొనగా ప్రొద్దుటూరు 2వ పట్టణ పీఎస్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది. విచారణలో బెంగళూరులో పీజీ నడుపుతున్న ప్రొద్దుటూరు మండలం లింగాపురానికి చెందిన వీర శంకర్, చంద్రలు రాయల్‌బుక్365.కో.ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ సదరు వెబ్‌సైట్ ద్వారా బెట్టింగ్ లావాదేవీల కోసం బ్యాంకు అకౌంట్‌లు అవసరం అయినందున వవీరశంకర్, చంద్రలు తాము నిర్వహిస్తున్న అక్రమ బెట్టింగ్ వ్యవహారాన్ని తమకు తెలిసిన, ఇప్పుడు పట్టుబడిన చెన్నకృష్ణ, నరేంద్ర, మేరఉవ హరి, సుంధీర్‌కుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రవితేజ అనే వారి ద్వారా బ్యాంకు అకౌంట్లు తెరచి వవారికి కమీషన్లు ఇస్తూ వారి ద్వారా విస్తృతంగా ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకుల ద్వారా తెలిసిన సమాచారం మేరకు బెట్టింగ్‌కు సంబంధించి రూ.8.7లక్షలు ఫ్రీజ్ అయ్యాయి. ఇలా అనుమానాస్పద లావాదేవీలు జరిపిన అన్ని అకౌంట్లను ఫ్రీజ్ చేయమని ఆయా బ్యాంకులను కోరారు. ముఖ్య కార్య నిర్వాహకులైన వారు పరారీలో ఉన్న వీర శంకర్, చంద్రలను అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

## చమర్తికి పూర్ణకుంభంతో స్వాగతం

సుండుపల్లి, నవంబర్ 05, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ముదుంపాడు గ్రామపంచాయతీ కురవపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శివ పార్వతుల విగ్రహ ప్రతిష్ట లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయించడం జరిగినది. ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో శివపార్వతులను భక్తులు భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. కార్తీక పౌర్ణమి రోజున శివపార్వతుల విగ్రహ ప్రతిష్ట లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షుడు కల్లేరెడ్డప్ప,మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లెల శ్రీవాణి, చంద్రమోలి,టిడిపి సీనియర్ నాయకులు శివరాం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ఎల్వి రమణ,,శివ నారాయణ చౌదరి, ప్రసాద్ రాజు, బెల్లాల రమణయ్య చంద్రమోహన్, వెంకట రామరాజు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోందిలో వ్యవసాయ అధికారులు

మైదుకూరు, నవంబర్ 05, ప్రభాతవార్త:



మండలంలోని గొల్లపల్లి మరియు యాపరాళ్ళపల్లి గ్రామాలలో రబీ పొలం పిలుస్తోందిలో మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు నూతన పద్ధతులను అవలంబించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని అధిక వర్షాలతో పొలాలల్లో నీటిని నిల్వ లేకుండా బయటకు పంపించాలని అంతేకాకుండా పంటలో నీరు నిల్వ ఉంటే 19:19:19 లేదా 13:0:45 మరియు తెగులు మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి ఇ.బాల గంగాధర్ రెడ్డి, ఏపీఎం ఐపీ ఎంఐఏటి సిద్ధారెడ్డి, సెరికల్చర్ అధికారి గుర్రప్ప, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆలయ పూజాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆకేపాటి

సుండుపల్లె, నవంబర్05, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ముదుంపాడు గ్రామపంచాయతీ కురవపల్లి లో గ్రామస్తులందరూ కలిసి శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి నూతన దేవాలయాన్ని ఏర్పాటు చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం స్వామివారి దేవాలయంలో వేద పండితుల చేత పూజలు నిర్వహించి విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తుల పిలుపుమేరకు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథరెడ్డి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, జడ్పిటిసి ఇస్మాయిల్, రెహమాన్ ఖాన్, చంద్ర నాయక్, రాజారెడ్డి, సురేంద్ర రెడ్డి, లోకేష్, ఆనంద్, అశోక్, మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వామిని దర్శించుకున్న నల్లేరు విశ్వనాథ రెడ్డి

పోరుమామిళ్ల రూరల్, నవంబర్5 ప్రభాతవార్త:



కార్తీక పౌర్ణమి సందర్భంగా గోపవరం మండలము గట్టుపల్లె వాస్తవ్యులు గట్టుపల్లె సింగల్ రెడ్డి సాంబశివారెడ్డి ఆహ్వానం మేరకు బుధవారం గోపవరం మండలం బ్రాహ్మణపల్లి సమీపాన వెలసిన శ్రీశ్రీశ్రీ దిగువ మల్లెం కొండేశ్వర స్వామిని వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి

కలసపాడు, నవంబర్ 5ప్రభాతవార్త:

కలసపాడు మండలంలోని మహానంది పల్లి ఉండే పురాతనమైన ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర శివుని దేవాలయం ఏర్పాటు చేశారు. ఆ దేవాలయంలో బుధవారం గ్రామ ప్రజలంతా కలిసి గురుపౌర్ణమి భజన కార్యక్రమంతో నిర్వహించారు. అలాగే గ్రామంలోని ప్రజలు అయ్యప్ప స్వాములకు ఆంజనేయస్వామి దేవాలయంలో భోజనం ఏర్పాటు చేశారు. తెల్లవారుజాము నుంచి శివుని దేవాలయంలో భక్తులు దీపాలు వెలిగించారు.

## తవళ శివాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం

నిమ్మనపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త

కార్తీక మాసం సందర్భంగా కార్తీక పౌర్ణమి ఘనంగా నిమ్మనపల్లి మండలం తవళం పంచాయతీ అటవీ ప్రాంతంలో గల శివాలయంలో బుధవారం ఘనంగా శ్రీ కామేశ్వర సమిత శ్రీ నేల మల్లేశ్వర స్వామి కళ్యాణోత్సవం లక్ష దీపారాధన ఘనంగా జరిగింది. దేవాలయం కు నూతనంగా ఆ దేవాలయ ప్రధాన అర్చకుల లక్ష్మణ స్వామి వారి కుటుంబం చే వారి సొంత నిధులతో తయారు చేయించిన బ్రహ్మరథం మాడవీధుల్లో మొట్టమొదటిసారిగా రథం నడవగా వేలాదిమంది భక్తాదులు రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో ఈవో మంజుల ఎస్సై తిప్పే స్వామి, సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు అర్చకులు లక్ష్మణస్వామి, శంకర నాగరాజ స్వామి శివ కళ్యాణం ఘనంగా జరిగింది. వేలాదిమంది మహిళలు దీపారాధన చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డప్ప మాజీ సర్పంచ్ రాజన్న మేష రెడ్డి మోహన్ (మాజీ ఎంపీపీ స్వర్గీయ రామకృష్ణా కుమారుడు) అన్నదాన ధర్మకర్త సీఎం రెడ్డప్ప రెడ్డి పాల్గొనగా దేవాలయంలో భారీ సంఖ్యలో అన్నదానం నిర్వహించారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిది

బద్వేలు ,నవంబర్ 5, ప్రభాతవార్త



సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. బుధవారం బద్వేల్ నియోజకవర్గం లోని కలసపాడు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన పోకల మల్లికార్జున రెడ్డికి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రా రెడ్డి చేతుల మీదుగా రూ.35 వేల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరం లాంటిదని వారన్నారు.. ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్య రీత్యా చికిత్స పొందిన వారిని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పదవులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



రాజంపేట, నవంబర్5 ప్రభాతవార్త

రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేసింది. కార్తీక పౌర్ణమి మంచి రోజు కావడంతో అధికారికంగా నూతన పాలకవర్గం మండలి సభ్యులు వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్గా మేక వారి పల్లెకు చెందిన గన్నే సుబ్బనరసయ్య నాయుడు, వైస్ చైర్మన్ గా ఊటుకూరుకు చెందిన కర్ణాటకం చంగల్ రాయుడు తోపాటు డైరెక్టర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, టిడిపి తెలుగు యువత నేత ఇడిమడకల కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు దగ్గుబాటి సుబ్రహ్మణ్యంలు నూతన పాలకవర్గాన్ని అభినందించారు.

## మార్కెట్‌ను పర్యవేక్షించిన జనసేన నాయకులు

వేంపల్లి: నవంబర్ 05 (ప్రభాత వార్త):



స్థానికి వేంపల్లె లో గల వ్యవసాయ మార్కెట్ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన పులివెందుల జనసేన సమన్వయకర్త డా.హరీష్, మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సోక్కం మల్లికార్జున. రికార్డులు పరిశీలించి రోడ్డు పై వెళ్లే ప్రతి రైతుల ఉత్పతులను కచ్చితంగా నమోదు చైయాలని, కూటమి ప్రభుత్వంలో రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, అక్రమ రవాణా జరిగితే తక్షణమే స్పందించి మార్కెట్ యార్డ్ అధికారులకు కానీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లకు కానీ సమాచారం తెలపాలని లేని పక్షం లో సిబ్బంది పై కూడా క్రమశిక్షణ చర్యలు తీసుకోబడుతాయి అని తనిఖీ కేంద్ర సిబ్బంది ఫీల్డ్ వర్క్ పైన వెళ్లిన కూడా నమోదు తప్పకుండ చేయాలనీ, విధులకు సమయానికి హాజరు కావాలని, విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది తో తెలపడం జరిగింది. తనిఖీ కేంద్రం వద్ద రోడ్ లో స్పీడ్ బ్రేకర్ అవసరం అని లేని పక్షం లో రవాణా చేస్తున్న వాహనాలు నిలపడం లేదని సిబ్బంది సమన్వకర్త దృష్టికి తీసుకు రావడం జరిగింది. దానిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు తీకుంటాం అని తెలపడం జరిగింది.

## వరిలో సస్య రక్షణ చర్యలు చేపట్టండి

దువ్వూరు, నవంబర్ 05, ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన వర్షాల్ల వరి పంటలో వివిధ రకాల తెగుళ్లు ఉన్నాయని వాటి కొరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సి.బయన పల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో దువ్వూరు మండలంలో సుమారు 11 వేల ఎకరాల్లో వరి సాగు చేశారని, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల వరి పంటకు ఆకుముడత పురుగు ఆశించిందని అన్నారు. పురుగు నివారణకు తొలి దశలో లింగాకర్షణ బుట్టలు ఎకరాకు 6 నుండి 8 ఏర్పాటు చేసుకోవాలని పురుగును గుర్తించాలని అన్నారు. అలాగే జిగురు పట్టలు కూడా ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం అక్కడక్కడ పురుగు కనబడుతున్నందున హిమామేక్టిన్ బెంజేట్(ప్రొక్లైన్) లీటర్ నీటికి 16 గ్రాముల చొప్పున పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం వరి పైరు పొట్ట దశ నుండి వెన్నదశకు వస్తుందని ఎకరాకు 25 కిలోల పోటాష్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, వ్యవసాయ సహాయ అధికారి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## చల్ల రాజన్న ఆధ్వర్యంలో అన్న ప్రసాదం

ప్రొద్దుటూరు నవంబర్ 05, ప్రభాతవార్త



టిడిపి బీసీ నాయకులు మరియు పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం, పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని చిన్నమ్మ తల్లి పెద్దమ్మతల్లి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా సమాజ్ ఆధ్వర్యంలో కోటి దీపోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు నవంబర్ 5 ప్రభాతవార్త



హరిహర సేవా సమాజ్ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం స్థానిక రవింద్ర హైస్కూల్లో కార్తీక కోటి దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. కోటి ఒత్తులతో దీపాలు వెలిగించి పరమ శివున్ని భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. త్రిశూలం రూపంలో 1600, 2 లక్షల ఒత్తులు, 365 ఒత్తులు 12 వెలిగించి లోకమంతా సుభిక్షంగా ఉండాలని హరిహర సేవా సమాజ్ అధ్యక్షుడు పల్లేటి ప్రభాకర్రెడ్డి ఆకాంక్షించారు. అలాగే శివునికి అష్టోత్తర పూజ, అభిషేకం, జ్వాలాతోరణం కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 10వ తేదీ సోమవారం సాయంత్రం 5.30 గంటలకు నిర్వహిస్తున్న శివపార్వతుల కల్యాణోత్సవం లో భక్తులు అశేషంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ విష్ణుకుమార్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో భక్తుల సందడి

దువ్వూరు, నవంబర్ 05, ప్రభాతవార్త:

మండల పరిధిలో ఉన్న శివాలయాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం భక్తుల రద్దీ ఎక్కువగా కనిపించింది. పాత దువ్వూరులో వెలసి ఉన్న శ్రీ భీమ లింగేశ్వర దేవాలయం నందు ఎక్కువ సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భీమ లింగేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట పాండవ సంతతికి చెందిన జనమే జేడు ప్రతిష్టించినందున పురాతన కాలం ఆయినందున ఎత్తున భక్తులు పాల్గొని పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వివిధ శివాలయాల్లో కూడా పూజలు నిర్వహించారు.

## భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు

రాజుపాళెం, నవంబర్ 05, ప్రభాతవార్త:

కార్తీకపౌర్ణమి సందర్భంగా బుధవారం మండల పరిధిలోని గ్రామాలలోని శివాలయాలలో తెల్లవారుజామున నుండి మహిళా భక్తులు దీపారాధనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి వేద పండితులు ఆకాశదీపం వెలిగించటంతో పాటు జ్వాలాతోరణం కార్యక్రమంను నిర్వహించగా, మహిళా భక్తులు 365 వత్తులతో అఖండ దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఆలయాలు భక్తులతో కితకిటలాడయి. ప్రత్యేక పూజలు నిర్వహించి ధానాధర్మలు కార్యక్రమాలు చేశారు. వెల్లాల పుణ్యక్షేత్రంలోని శ్రీ భీమలింగేశ్వర ఆలయంలో ఆకాశదీపం వెలిగించి, జ్వాలాతోర్ణం కార్యక్రమం విశేషంగా నిర్వహించారు. వేదపండితులు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో దీపాలను వెలిగించి పూజలు చేశారు. కార్తీక మాసం శైవ, వైష్ణవ ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించటం విశేషం. కార్తీక పౌర్ణమి రోజు దీపారాధన కార్యక్రమం నిర్వహించటం విశేషం కావున ఆలయాలన్నీ దీపాలంకరణలతో శోభాయమానంగా వెలుగొందాయి.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

బ్రహ్మంగారిమఠం నవంబర్ 05 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బాలికల హై స్కూల్ నందు 9,10 వ తరగతి బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించామని, ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య వచ్చారని సిపిడిఓ సయ్యద్ ముంతాజ్ బేగం అన్నారు. బాలికలకు బాల్య వివాహాల,న్యూట్రిషన్, సైబర్ నేరాలు,1098, పైన నిర్వహించాం, ఎం ఈ ఓ పుల్లయ్య మాట్లాడుతూ బాలికలకు వ్యాసరచన పోటీలు వాటిపై దృష్టి సారించి ముందుకు వెళ్లాలని ధైర్యంగా వుండాలని పోటీలు నిర్వహించామన్నారు. గెలుపొందిన బాలికలకు పెద్దరాజుపల్లి లక్ష్మి, రేకులకుంట వైష్ణవి, కంది మల్లయాపల్లి పల్లవి, పలుగురాళ్లపల్లి ప్రజ్వల, మల్లేపల్లి ప్రవల్లిక, గొడ్లవీడు శశి, కందిమల్లయాపల్లి గురు వైష్ణవిలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు ప్రత్యూష, వరలక్ష్మి, సౌజన్య, ప్రవీణ, అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిహెచ్సి నూతన భవనాన్ని ప్రారంభించిన కలెక్టర్

చిట్వేలి,నవంబర్ 5,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పిహెచ్సీ ఆరు పడకల నూతన భవనాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, కూడా చైర్మన్ రూపానంద రెడ్డిలు కలిసి ప్రారంభించారు. ఆసుపత్రి సిబ్బంది వర్షాలతో పడుతున్న ఇబ్బందిని, రోగుల ఇక్కట్లను గతంలో ప్రభాతవార్త పత్రికతో పాటు, పలు పత్రికలు వరుస కథనాలు ప్రచురించడంతో మరియు సిహెచ్ఎస్ సేవా సంస్థ, స్థానిక నాయకుల కృషితో జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎట్టకేలకు ప్రారంభానికి పూనుకున్నారు. కార్యక్రమంలో పిఎస్సి వైద్యులు అన్నారి, సల్మా, డిఎంహెచ్వో లక్ష్మీనరసయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ శేఖర్, డిపిఎంఓ విష్ణు, టి ఎ లక్ష్మీ నర్సయ్య, కంటి వైద్యులు ఓబులేసు, సీనియర్ అసిస్టెంట్ సిద్ధిరామయ్య, స్పెషల్ అధికారి విజయ్ కుమార్,యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి,డీసీఎంఎస్ చైర్మన్ జయ ప్రకాష్, రైల్వేకోడూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పగడాల వరలక్ష్మి, ముక్కా సాయి వికాస్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు,క్లాస్ 1 కాంట్రాక్టర్ పాటూరు శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ గుత్తి నరసింహ,సిహెచ్ఎస్ బాధ్యుడు గాడి ఇంతియాజ్, దొడ్లవాగు మధుసూదన్, బొంతల నాగేశ్వర, మాజీ ఎంపీటీసీ శివప్రసాద్ రాజు, నక్కలపల్లి మాజీ సర్పంచ్ మద్దిన చంద్రమోహన్ నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు బుర్రా సుబ్రహ్మణ్యం యాదవ్, నాగయ్య యాదవ్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎమ్మార్వో స్పందన,ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జీవో 590నీ ప్రభుత్వం ఉపసంహరించు కోవాలి

పులివెందుల నవంబర్ 5 , ప్రభాత వార్త :




ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని నిరసిస్తూ పులివెందుల మెడికల్ కాలేజ్ దగ్గర ధర్నా నిర్వహించి అనంతరం కళాశాల సూపర్నెంటుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అలాగే పీపీపి విధానాన్ని రద్దు చేసి జీవో నెంబర్ 590 ను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న 17 మెడికల్ కాలేజీలకు గాను పది కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నారని, దీనిని సిపిఐఎమ్ లిబరేషన్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని తెలిపారు. నిజంగా చంద్రబాబు నాయుడుకు రాయలసీమ పట్ల ప్రేమ అభిమానం ఉంటే వెంటనే పిపిపి నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తీవ్ర స్థాయిలో ఉద్యమాన్ని చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యుడు ఎం.వి రమణ, మరియు పులివెందుల నాయకులు జీవానందం, నరేంద్ర, జయరాజు, రమేష్, రవి పాల్గొన్నారు.

## ప్రభుత్వమెడికల్ కళాశాలల ను ప్రైవేటుకరణ ఆపాలి

పులివెందుల నవంబర్ 5 ప్రభాతవార్త :

అధికారంలో ఉన్న ఏ పాలకులు లైనా కొన్ని మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ పేరుతో ధార దత్తం చేయడం సరైనది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యులు మనోహర్ పులివెందుల నాయకులు గఫూర్‌లు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వాలు ప్రభుత్వపరంగా నడిపినప్పుడే విద్యారంగం, వైద్యరంగం అభివృద్ధి అవుతుందని తెలిపారు. అప్పుడే పేద ప్రజానీకానికి, విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటీకరణ ఆలోచన విరమించుకోవాలని కోరారు ముఖ్యంగా గతంలో విద్యాసంస్థలు ప్రైవేటీకరణ చేసినప్పుడు వాటికి వ్యతిరేకంగా విద్యార్థుల్లో పోరాడి ఆ ప్రభుత్వాన్ని దించేసిన చరిత్ర ఉన్నదని గుర్తు చేశారు కనుక విద్య వైద్య రంగాన్ని అభివృద్ధి చేయాల్సినటువంటి భూ అవసరం ఉందే నీకు తెలిపారు వాటికి వ్యతిరేకంగా ఎవరిపై చేసిన మంచిది కాదని తెలిపారు.

## బ్రహ్మంగారి ఆలయంలో కార్తీక దీపాల శోభ

బ్రహ్మంగారిమఠం నవంబర్ 05 ప్రభాతవార్త



భూత భవిష్యత్ వర్తమాన కాల జ్ఞానాన్నీ రచించిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం ఆలయ ప్రాంగణంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం శివాలయానికి ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు మరియు దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక ఏర్పాట్లు తగిన జాగ్రత్తలు సూచనలు దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు నిర్వస్తున్నా మని మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. కార్తీక పౌర్ణమి కి భక్తులు మహిళలు దీపాలు వెలిగించే వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు ఆలయ సిబ్బంది అక్కడే వుంచి తగు జాగ్రత చర్యలు తీసుకున్నా మని మేనేజర్ ఈశ్వరాచారి తెలిపారు.

## అగస్తీశ్వరాలయంలో జ్వాలా తోరణం

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 5 ప్రభాత వార్త

పట్టణ నడిబొడ్డున ఉన్న ఆగస్తేశ్వర ఆలయం నందు కార్తిక మాసం, కార్తీక పౌర్ణమి సందర్భంగా అగస్తేశ్వర స్వామి నూతన ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జ్వాలాతోరణం నిర్వహించారు. ఈ జ్వాలా తోరణ కార్యక్రమంలో కార్యక్రమంలో పొద్దుటూరు మెజిస్ట్రేట్ సురేంద్ర నాథ్ రెడ్డి పాల్గొనగా చైర్మన్ వంగల నారాయణరెడ్డి మెజిస్ట్రేట్ దంపతులను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో వెంకటసుబ్బయ్య, చైర్మన్ వంగల నారాయణరెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 5000 మంది భక్త మహాశయులు పాల్గొని స్వామి పూజలందుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక దీపారాధన

పులివెందుల నవంబర్ 5 ప్రభాత వార్త :



కార్తీక మాసంలో పవిత్రమైన కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం శివ క్షేత్రాలలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్తీకదీపారాధన కార్యక్రమాన్ని చేపట్టారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలో వెలిసిన అన్ని శివ క్షేత్రాలు శివ నామస్మరణతో మారుమోగాయి. మహిళలు పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున శివ క్షేత్రాలకు తరలివచ్చి శివయ్యకు అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో కార్తీక దీపారాధనను నిర్వహించారు. కార్తీక పౌర్ణమిని పురస్కరిం చుకొని శివ క్షేత్రాలలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను చేశారు. ప్రధాన శివ క్షేత్రాల యందు భక్తులకు ఆటంకం కలగకుండా పోలీసులు భద్రత నిర్వహించారు. పాపాగ్ని నదియందు గంగ జలజల పారుతుండడంతో మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాపాగ్ని నదికి చేరుకుని జల హారతులు నిర్వహించారు.

## వైద్యాన్ని ప్రైవేటీకరణను కూటమి ప్రభుత్వం ఆపాలి

పులివెందుల , నవంబర్ 5 , ప్రభాత వార్త :



కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైద్యాన్ని ప్రైవేటీకరణను చేయడం ఆపాలి అని పులివెందుల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో నుంచి బయటి కళాశాలకు అత్యాధునిక పరికరాల తరలింపు తగదు అని ఎంపి అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెడికల్ సీట్లను వెనక్కి పంపడమే తప్ప కాకుండా, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని పరికరాలను గుంటూరు, కర్నూలుకు తరలించడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా జిల్లాలోని టిడిపి నాయకులు ఈ ప్రాంతానికి అన్యాయం జరగకుండా అడ్డుకోవాలన్నారు. ప్రభుత్వ ధోరణి మారకపోతే వైసిపి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైసీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శైవ క్షేత్రాలలో కార్తీక పౌర్ణమి వేడుకలు

చిట్వేలి, నవంబర్ 5, ప్రభాతవార్త :



మండల పరిధిలోని శైవ క్షేత్రాలలో కార్తీక పౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు అలంకారాలు జ్వాల తోరణం ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. వేలాది మంది భక్తులు కార్యక్రమాల్లో పాల్గొని శంభో శంకర నీవే దిక్కు అంటూ శరణు కోరారు. స్థానిక శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక అలంకారం, అమ్మవారిని పూలు పండ్లతో దేదీప్యంగా అలంకరించారు. సాయంత్రం 6 గంటలకు జ్వాలాతోరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పెద్దలు తీర్థప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది భద్రతా చర్యలను చేపట్టారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి

పెండ్లిమర్రి, నవంబరు 5, ప్రభాతవార్త:

శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం పొలతలలో బుధవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని మహిళలు తెల్లవారుజామున పెద్దఎత్తున దేవస్థానానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి దీపాలు వెలిగించారు. మల్లేశ్వర స్వామి, అక్క దేవతలు, బండెన్న, పుట్టాంజనేయ స్వామి, కాశీనాయనలకు భక్తులు అభిషేకాలు, పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణ నాయక్ మాట్లాడుతూ ఆలయ చైర్మన్ శిరిగిరెడ్డి రాజారెడ్డి సమన్వయంతో మహిళా భక్తులను దృష్టిలో ఉంచుకొని వారికి దీపాలు వెలిగించుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసేందుకు అదనంగా శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది.

## పోలీసుల మాబ్ ఆపరేషన్ - మాక్ డ్రిల్

కడప క్రైం, నవంబరు 5, ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.ప్రకాష్‌బాబు మరియు అడిషనల్ ఎస్పీ (ఏఆర్) బి. రమణయ్య ఆధ్వర్యంలో బుధవారం చెన్నూరు పట్టణంలో పాత బస్టాండు వద్ద సివిల్, ఏఆర్ పోలీసులు మాబ్ ఆపరేషన్, మాక్ డ్రిల్ నిర్వహించారు. విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బంది వివరించారు. జిల్లాలో ఎక్కడైనా శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం అయినప్పుడు ఏవైనా అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న సమయంలో అల్లరి మూకలను ఏ విధంగా చెదరగొట్టాలో తెలియజేస్తూ జిల్లా పోలీసులు మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, చెన్నూరు పీఎస్ సీఐ కృష్ణారెడ్డి, ఆర్ఐలు సోమశేఖర్ నాయక్, టైటాస్, శ్రీశైలరెడ్డి, ఆర్ఎస్సైలు, స్థానిక పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## ఇరువురికి జీవిత ఖైదు - జరిమానా

కడప క్రైం, నవంబరు 5, ప్రభాతవార్త:

తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వమని అడిగినందుకు వ్యక్తిపై దాడి చేసి హత్య చేసిన కేసులో ఇద్దరు ముద్దాయిలకు జీవిత ఖైదును ఎస్సీ, ఎస్టీ కం 4వ ఏడీజే కోర్టు విధించింది. వివరాల్లోకి వెళ్తే.. 2017లో జమ్మలమడుగు అర్బన్ పీఎస్ పరిధిలో జనవరి 19న రవి వెళ్తుండగా లక్కిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, మాధవి అతన్ని గాయపరిచి హత్య చేశారు. మృతుడు రవి మాధవికి రూ.5 లక్షలు డబ్బులు ఇచ్చాడు. ఆ డబ్బులు అడుగుతుండడంతో తనిపై కక్ష పెంచుకొని కట్టెలతో దాడి చేసి హత్య చేశారు. మృతుని భార్య గంజి పద్మావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వారిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచగా వారిని రిమాండ్‌కు పంపించారు. పూర్తి విచారణ తదనంతరం సాక్షులను విచారించి ముద్దాయిలు ఇద్దరిపై నేరం చేసినట్లు నిరూపణ కావడంతో న్యాయమూర్తి దీనబాబు జైలు శిక్ష మరియు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ వారి తరుపున సమర్థవంతంగా వాదనలు వినిపించిన స్పెషల్ పీపీ బాలాజీని అప్పటి జమ్మలమడుగు ఎస్డీపీవోను సాక్షులను కోర్టులో సక్రమంగా హాజరు పరిచి ముద్దాయిలకు శిక్ష పడడానికి కారణమైన కోర్టు మానిటరింగ్ సెల్ హెడ్ కానిస్టేబుళ్లు సుబ్బరాయుడు, వెంకటేశ్వర్‌రెడ్డి, మహబూబ్‌బాషాను ప్రస్తుత డీఎస్పీ వెంకటేశ్వరరావును ప్రస్తుత సీఐ నరేష్‌బాబును కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అభినందించారు. ఈ కేసులో ముద్దాయిలైన సూర్యనారాయణరెడ్డి, మాధవిలకు ఎస్సీ ఎస్టీ కోర్టు జడ్జీ జి.దీనబాబు జీవిత ఖైదు, జైలు శిక్ష, అలాగే ఇరువురికి రూ.వెయ్యి జరిమానా విధించారు.

**LOSS OF PASSPORT**

I KHAZI SYED IMRAN KHAN S/O SYED INAYATHULLA KHAZI D.NO. 16/374, DASTAGIRIPETA STREET, PRODDATUR (T&M), YSR KADAPA DIST, AP.
MY ORIGINAL PASSPORT NO: X4094484, THE SAID PASSPORT WAS LOST BY ME WHILE I WILL TRAVELING TO MYDUKURU ROAD FOR XEROX SHOP. IF ANY ONE FOUND PLS CONTACT ABOVE ADRESS.

**కడప కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, నెం.డబ్ల్యు.124**
రెండవ అంతస్తు, డోర్ నెం.20/921, రాధాకృష్ణనగర్ కో-ఆపరేటివ్ కాలనీ, కడప.

**ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా కడప సహకార గృహ నిర్మాణ సంఘము నందు ప్రతాప్ కాలనీ చిన్నచౌక్ సర్వే నెం. 257/2 నందు హౌస్ ప్లాట్స్ ఖాళీగా వున్నవి. ఈ సర్వే నెంబర్లోని హౌస్ ప్లాట్స్ కావలసిన వారు కడప కో-ఆప్ హౌస్ బిల్డింగ్ సొసైటీలోని అర్హత కలిగిన మెంబర్స్‌కు వారి వారి ప్రాతిపదిక మేరకు అలాట్ చేయబడును. అర్హత కలిగి ఇదివరలో హౌస్ ప్లాట్స్‌లు లేనివారు సొసైటీ పనిదినాలలో సొసైటీ ఆఫీస్ నందు సంప్రదించగలరు షరతులు వర్తించును.

కడప
తేది: 05.11.2025

పి. జయభారత్ రెడ్డి
ప్రెసిడెంట్

## జిల్లా టీకాల అధికారి ఆకస్మిక తనిఖీ

తొండూరు నవంబర్ 5 ప్రభాతవార్త :



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా టీకాల అధికారి ఉమామహేశ్వర కుమార్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అన్నీ రకాల టీకాలు వంద శాతం పిల్లలకు అందించాలని, అని రకాల టీకాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు, సిబ్బంది 4 బుధవారాలు, 4 శనివారాలు తప్పనిసరిగా వ్యాధినిరోధక టీకాలు వేసి పిల్లలకు వ్యాధులు రాకుండా చేసి, శిశు మరణాలు లేకుండా చేయాలన్నారు. PHC యందు వ్యాక్సిన్ నిల్వలను, రికార్డులను తనిఖీ చేసారు. అలాగే ఉపకేంద్రం నందు జరుగుచున్న టీకాల కార్యక్రమము తనిఖీ చేసారు, డాక్టర్ సుభాషిణి, సిహెచ్ఓ మునిరెడ్డి, సూపర్వైజర్ శశికళ, స్టాఫ్‌నర్స్ అనూష, ఆరోగ్య కార్యకర్తలు నాగేశ్వరి, మంజుల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రంపల్లెలో దేవాలయాలకు భూమి పూజ

తొండూరు నవంబర్ 5 ప్రభాతవార్త :



మండలంలోని భద్రంపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించను న్న శ్రీరాముని దేవాలయం, గంగమ్మ దేవాలయం నిర్మాణ పనులకు భూమి పూజ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి నిర్మాణ పనులను ప్రారంభించారు. గత రెండు మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న గుడిని నిర్మించుటకు గ్రామంలోని ప్రజలు కలిసి పాడుబడిన దేవస్థానంలో మరల కొత్త గుడి నిర్మించుటకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఇంచార్జ్ శివమోహన్ రెడ్డి, భద్రంపల్లె టిడిపి నాయకులు నాగేశ్వర రెడ్డి, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యే విదంగా బోధన చేయాలి

సుండుపల్లె ,నవంబర్ 05,ప్రభాతవార్త :



ఉపాధ్యాయులందరూ విద్యార్థుల ఉత్తమ ఫలితాలకు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి 2 రవీంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ లో మండలంలోని ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థులకు అ ర్థమయ్యే విధంగా విద్యా బోధనలు చేయాలని సూచించారు. పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలనీ, బోధనతోపాటు విద్యార్థులకు సమాజంపై అవగాహన పెంపొందించే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అమృనాయక్, చంద్రశేఖర్, హవీదుల్లా, చాంద్ బేగం, జక్రియ బేగం తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

ముద్దనూరు, నవంబర్ 05, ప్రభాతవార్త:



సకాలంలో పన్నులు చెల్లించి గ్రామ పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని బుధవారం జమ్మలమడుగు డివిజనల్ పంచాయతీ అధికారిని నూర్జహాన్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ వీధి, వెంకట్ రెడ్డి కాలనీలో పర్యటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉల్చుకోవాలని ప్రజలకు సూచించారు. క్రమ తప్పకుండా పారిశుద్ధ్య కార్మికులు ప్రతి రోజు చెత్త సేకరణ నిర్వహిస్తున్నారా లేదా అని ప్రజలతో ఆరా తీశారు. అనంతరం కార్యాలయావరణలో సిబ్బందికి ఇంటి పన్నుల సేకరణ, స్వామిత్వ ప్రగతిపై నిర్ణీత గడువు లోపల పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం తిమ్మాపురం, కొత్తపల్లి గ్రామ సచివాలయాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## వైయస్ హయాంలోనే మైనార్టీలకు సంక్షేమం : నిస్సార్ అహ్మద్

మదనపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త



సంతకాలు చేస్తున్న దృశ్యం

దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే మైనార్టీలకు ఎంతో అభివృద్ధి జరిగిందని వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి నిషార్ అహ్మద్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా మైనార్టీలకు పెద్దపీట వేశారన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ పట్టణంలోని 21 వ వార్డులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ పిపిపి విధానంతో పేదలకు వైద్యం దూరమవుతుందన్నారు. ముస్లిం సమాజానికి చేయూత ఇచ్చిన దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి బాటలో నడుస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని వివరించారు. పిపిపి విధానం వల్ల పేద విద్యార్థులకు వైద్యవిద్య దూరమవుతుందన్నారు. మెడికల్ కళాశాలలను రక్షించుకుంటేనే భవిష్యత్తులో పేదల పిల్లలు వైద్యులుగా మారుతారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు షమీమ్ అస్లాం, వైస్ చైర్మన్లు జింకా చలపతి, నూర్‌ఆజం, ఖాజా , రఫీ, రాజేష్, సుధాకర్, రమేష్, ఎన్. ఇర్ఫాన్ ఖాన్, ఇర్ఫాన్ షేక్, యూనస్, శ్రీనివాసులు, ఆంజనేయులు, మహేష్, మల్లికార్జున, ఎన్. నవాజ్ పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

మదనపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త




కంటి పరీక్షలు చేయించుకుంటున్న దృశ్యం

ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో డాక్టర్ అగర్వాల్ దృష్టి హాస్పిటల్, మదనపల్లె సహకారంతో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్. వంశీదర్ రెడ్డి మాట్లాడుతూ యువతలో కంటి సంరక్షణ పట్ల అవగాహన పెంచడం చాలా అవసరం. నేత్ర ఆరోగ్యంపై చిన్న జాగ్రత్తలు కూడా పెద్ద సమస్యలను నివారించగలవు అన్నారు. కళాశాల డైరెక్టర్ రామలింగరెడ్డి, ప్రిన్సిపాల్ రాయుడులు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆరోగ్యంపై, ముఖ్యంగా నేత్ర ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలిని, ఈ తరహా సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ శిబిరంలో 220 మంది విద్యార్థులు తమ నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి టి అమర్నాథ్‌రెడ్డి, అధ్యా పకుడు ఈశ్వర్‌రెడ్డి, కళాశాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 10న మండల సాధారణ సర్వసభ్య సమావేశం

గాలివీడు, నవంబర్ 5(ప్రభాతవార్త):

మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 10న ఉదయం 11 గంటలకు స్థానిక మండల సభా భవనంలో ఎంపీపీ జల్లా పద్మావతమ్మ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్ పేర్కొన్నారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, మండల అధికారులు హాజరుకావాలన్నారు. హాజరయ్యే అన్ని శాఖల అధికారులు ఆయాశాఖల నివేదికలతో హాజరవ్వాలన్నారు.

## శానిటరీ కాంప్లెక్స్ పనులు పూర్తి చేయాలి

లక్కిరెడ్డిపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త



రామాపురం లక్కిరెడ్డిపల్లి మండలాల్లో జరుగుతున్న సోషల్ వెల్ఫేర్ కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ పనులు వేగవంతం చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ డిఆర్ ఈవో ఎంఆర్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రామాపురం లక్కిరెడ్డిపల్లి మండలంలో జరుగుతున్న ఎస్సీ బీసీ హాస్టల్ పనులు ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పనులు త్వరగా పూర్తిచేసి ఆస్తులు వార్డలకు అప్పజెప్పాలన్నారు. చాలామంది విద్యార్థులకు వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని తొందరగా ఈ కమ్యూనిటీ కాంప్లెక్స్ పనులు వేగవంతం చేస్తే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. ఎక్కడైనా గాని త్రాగునీరు సమస్య లేకుండా చూడాలన్నారు పనులు పూర్తి చేసి తాగునీరుతో ప్రజలు ఇబ్బందులు పడకుండా పనులు త్వరితగతినే పూర్తి చేసి తాగునీరు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యు, డిఈ, విద్య,ఏఈ కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాల పరిశీలన

పెద్దమండెం నవంబర్ 5 ప్రభాతవార్త



పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

వచ్చే సంవత్సరంలో జరగబోయే పదవ తరగతి పరీక్షా కేంద్రాలను బుధవారం అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు సూపర్డెంట్ రవి పరిశీలించారు. పెద్దమండెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్చర్ల ఉన్నత పాఠశాలలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు సదుపాయాలు బల్లలు మంచినీరు పాఠశాలల వెలుతురు ప్రహరీ గోడలు పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవగాహనతో చదివి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించే ఉత్తీర్ణులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మనోహర్ హెచ్ఎంలు భాగ్యమ్మ మీనా భాగ్యలక్ష్మి ఉపాధ్యాయులు కళ్యాణ్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్లతో జనసేన నాయకులు

మదనపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త



మంత్రితో నాయకులు

మదనపల్లె వ్యవసాయ మార్కెట్ యాడ్ పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి, ఏఎంసి చైర్మన్ జంగాల శివరామ్ రాయల్ పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌లను ఆహ్వానించారు. ఈ నెల 13న మదనపల్లె టమాట మార్కెట్ యార్డులో పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని బుధవారం శివరాం రాయల్ ఆహ్వానంతో పాటు జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి కూడా తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం తర్వాత మదనపల్లె,పిలేరు, తంబళ్లపల్లె,పుంగనూరు జనసేన పార్టీ కార్యకర్తల సమావేశంపై చర్చలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మదనపల్లె పట్టణ అధ్యక్షులు జగదీష్ బాబు నాయని, మదనపల్లి రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు పాల్గొన్నారు.

## పీలేరు రెవిన్యూ డివిజన్ కోసం మంత్రికి వినతి

పీలేరు నవంబర్ 5 ప్రభాతవార్త:



మంగళగిరి టీడీపీ కార్యాలయంలో నిన్న జరిగిన "ప్రజా దర్బార్" లో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు మంత్రి లోకేష్‌కు వినతిపత్రం సమర్పించి, ప్రజల సౌకర్యం కోసం పరిపాలనా సౌలభ్యం కోసం.. పీలేరు కేంద్రంగా కొత్త రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్ దీనిపై చర్చించి, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారని భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) రాష్ట్ర నేత పాలకుంట శ్రీనివాసులు మీడియాకు తెలిపారు. మంత్రి లోకేష్‌ను కలిసిన వారిలో పాలకుంట శ్రీనివాసులు తోపాటు పీలేరు రెవిన్యూ డివిజన్ సాధన సమితి కన్వీనర్ నడిమికండ్రిగ సుధాకర్ బాబు, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్, మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ, కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల అధ్యక్షుడు దుబ్బ శ్రీకాంత్, డిబిఎస్ఎఫ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు బద్దె భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే తో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది : ఎమ్మెల్యే

మదనపల్లె క్రైమ్, నవంబర్ 5 ప్రభాతవార్త.



కరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాష తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరాటే సెల్ఫ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలు తమను తాము రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆత్మరక్షణ అనేది కేవలం నైపుణ్యం మాత్రమే కాదని మనో ధైర్యాన్ని కూడా కల్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థికి కరాటేలో ప్రాథమిక ఆత్మరక్షణ పద్ధతులు నేర్పించాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, శిక్షణ ద్వారా నేర్చుకున్న ఆత్మరక్షణ నైపుణ్యాలతో ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, కరాటే మాస్టర్ మణి సాయి తదితరులు పాల్గొన్నారు.

## తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోండి

పీలేరు నవంబర్ 5 ప్రభాతవార్త :

మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా వినిపించి పరిష్కరించేందుకు కె.వి. పల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర, ఆర్‌డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ బి. నరేంద్ర కుమార్, ఎంపీడీవో సుధాకర్ తదితర అధికారులు హాజరై ప్రజలు పలు శాఖల సమస్యలపై ఆ శాఖల అధికారులకు రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్య తదితర శాఖలకు సంబంధించిన తమ సమస్యలను అధికారులకు నేరుగా వినిపించారు. అధికారులు పలు సమస్యలకు పరిష్కారాలు సూచించగా, కొన్ని అంశాలపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా జెసి ఆదర్శ రాజేంద్ర మాట్లాడుతూ, ప్రజల అభ్యర్థనలకు తక్షణ స్పందనతో పరిష్కారం అందించటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి శాఖ ప్రజా సమస్యలను నిరక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు. మండల ప్రజలు ఈ కార్యక్రమం ద్వారా తమ సమస్యలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కలిగినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండలంలోని ప్రజలు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



పలు శాఖల సమస్యలపై అధికారులతో మాట్లాడుతున్న జెసి

## ఎలుగుబంటి దాడిలో వృద్ధుడుకి గాయాలు

సిద్ధవటం నవంబర్ 5 ప్రభాతవార్త



సిద్ధవటం మండలం చలమారెడ్డి కొట్టాలకు చెందిన గోపాలయ్య (75)పై ఎలుగుబంటి దాడి చేసిన ఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. శ్రీలంకమల్ల అభయారణ్యం రిజర్వు ఫారెస్ట్ పరిధిలోని వనేశ్వరం వంక ప్రాంతానికి వెళ్లిన గోపాలయ్యపై అకస్మాత్తుగా ఎలుగుబంటి దాడి చేసింది. తల, కన్ను, చెవి, దవడ వద్ద తీవ్ర గాయాలైన గోపాలయ్య ఎలాగో గ్రామానికి చేరుకున్నాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

## అంతర్ కళాశాలల పోటీల్లో జ్ఞానాంబిక విద్యార్థులు

మదనపల్లె క్రైమ్, నవంబర్ 5 ప్రభాతవార్త.




ఎస్వీ యూనివర్సిటీ నిర్వహించిన అంతర్ కళాశాల (క్రీడా పోటీలు) అథ్లెటిక్స్ పోటీల్లో మదనపల్లె జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. యూనివర్సిటీ పరిధిలోని శ్రీ జ్ఞానాంబిక కళాశాల విద్యార్థి టీ. సుజిత లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్ సాధించగా, 100 మీటర్ల పరువు పందెంలో వి రుచిత గోల్డ్ మెడల్ సాధించింది. బి. కీర్తన 800 మీటర్లు,1500 మీటర్ల పరుగు పందాలు 2 వెండిపథకాలు, కే. రుక్మిణి జావెలింగ్ నందు 4 వెండి పథకాలు, 4 రజిత పథకాలు, పురుషుల విభాగం లో పి. మనోజ్ కుమార్ జావిలిన్ విభాగంలో వెండి పతకం, వై. పవన్ కుమార్ నాయుడు 110 మీటర్ల హైడిల్ పోటిల్లో రజిత పథకాలు సాధించారు. ఈ క్రీడల్లో జ్ఞానాంబికా విద్యార్థులు మొత్తం 15 మెడల్స్ సాధించడం జరిగిందని కళాశాల కరెస్పాండంట్ రాటకొండ గురుప్రసాద్ తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను బుధవారం కరస్పాండెంట్ అభినందించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ రమాదేవి, పిడి శరత్ కుమార్ నాయక్, పి ఈ టి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడిని ఆదుకుంటాం : రితేష్‌రెడ్డి

బద్వేలు ,నవంబర్ 5, ప్రభాతవార్త



కిడ్నీ పేషెంట్ నన్నే బాయ్ మహబూబ్ భాషను ప్రభుత్వం తరఫు నుంచి ఆదుకుంటామనీ బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు కడప జిల్లా బద్వేల్ తాలూకా కాశినాయన మండలం నరసాపురం గ్రామంలో ఉన్నటువంటి నన్నే భాయ్ మహబూబ్ బాషా కిడ్నీ సమస్య వ్యాధితో బాధపడుతున్నారు. ఆయన సమస్య గురించి స్థానిక టిడిపి నాయకులు సర్పంచ్ చిన్న కాజావలి, మండల కోఆర్డినేటర్ హుస్సేన్ కలిసి బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి రితీష్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా మిమ్మల్ని ఆదుకుంటాని రితేష్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు.

## ఘనంగా కార్తీక దీపోత్సవం

రామసముద్రం నవంబర్ 5 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని అతి పురాతన చంద్రశేఖర స్వామి ఆలయంలో వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు, దిగువపేట సర్కిల్ నుండి ఆలయం వరకు విద్యుత్ దీపాలు పచ్చని తోరణాలతో అలంకరణ చేశారు. ఆలయం ప్రధాన అర్చకులు ఆలయ శుద్ధి చేసి అభిషేకాలు అర్చనలు నిర్వహించి పలురకాల పుష్పాలతో స్వామి వార్లను అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం ఆలయంలో భక్తులతో కిటకిటలాడాయి. అలాగే బజారు వీధిలో వెలిసిన ఆలయం చెంబకూరు, మూగవాడి గుట్టపాల్యం దగ్గర కొండ పై వెలిసిన శివాలయాలలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఒక్క పొద్దుతో స్వామి వారి ఆలయ ప్రాంగణం లో మహిళలు దీపారాధన చేశారు. చంద్రశేఖర స్వామి ఆలయం లో బాలా స్వామి,రవిస్వామి గ్రామస్థులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు .

## ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ఏర్పాటు

గాలివీడు, నవంబర్ 5(ప్రభాతవార్త):



మండలంలోని గోరాన్‌చెరువు కస్పాలో పుడమి తల్లి బయో రీసోర్స్ సెంటర్‌ను ఎం.స్వాతి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయాధికారి గౌతమి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయన ఎరువులు, మందులు అధికంగా వాడటం వలన నేల సారవంతత తగ్గిపోతోందని, ప్రకృతి వ్యవసాయం ద్వారానే రైతులు ఆరోగ్యకరమైన పంటలతో పాటు మంచి లాభాలు పొందగలరన్నారు. బ్రహ్మాస్త్రం, అజ్ఞాస్త్రం, దశపర్ణి కషాయం వంటి నేచురల్ మందులు పంటలను కాపాడటమే కాకుండా ఖర్చులు తగ్గిస్తాయని తెలిపారు. ఈ కేంద్రంలో రైతులకు కావాల్సిన విత్తనాలు, కషాయాలు, గోమూత్రం, పీఎండీఎస్ కిట్స్, కిచెన్ గార్డెన్ కిట్స్ తదితర సామాగ్రి అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో యశోదమ్మ, స్వాతి, అంజనమ్మ, నాగేశ్వరి, గంగాదేవి, సుజిని, కృష్ణవేణి, మల్లీశ్వరి, నాగరాణి పాల్గొన్నారు.

## జగన్ పాలనలోని పెద్ద దర్గా అభివృద్ధి..

కడప కార్పొరేషన్, నవంబర్ 5 ప్రభాతవార్త:




గత ఐదేళ్ల జగన్ పరిపాలనలో కడప అమీన్ పీర్ పెద్ద దర్గా అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని కార్పొరేటర్ షేక్ ఆరిపుల్లా, వైసీపీ నాయకులు జమాల్ వలి, అలీఅక్బర్‌లు అన్నారు. వైసీపీ చేసిన అభివృద్ధిని టిడిపిగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బుధవారం కడప మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసిపి నాయకుల పై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రోడ్లు, మురికి కాలువలు, కల్వర్టులు, స్మశానవాటికలు నిర్మించామన్నారు. వైసిపి పాలకవర్గం చేసిన అభివృద్ధిని.. టిడిపి అభివృద్ధి గా అసత్యం ప్రచారాలు చేసుకోవడం దుర్మార్గమన్నారు. వైసిపి పాలకు వర్గమే పెద్ద దర్గా ఉరుసు నిర్వాహన కోసం రూ. 25 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అజ్మతుల్లా, షబ్బీర్, వైసీపీ నాయకులు గౌస్ బాషా, (చాక్లెట్) పవర్ అల్తాఫ్, మియా పాల్గొన్నారు.

## బుడ్డా జీవితం నేటి తరానికి ఆదర్శం..

కడప కార్పొరేషన్ నవంబర్ 5 ప్రభాతవార్త:



రేనాటి చంద్రునిగా ప్రసిద్ధిగాంచిన మహాదాత బుడ్డా వెంగళరెడ్డి జీవితం నేటి యువతరానికి ఆదర్శనీయమని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సలీంబాష అన్నారు. బుడ్డా జీవితంపై రూపొందించిన వీడియోను బుధవారం కడప ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సలీంబాష, కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాల అధ్యాపకులు డా. బి.ప్రసాద్‌రెడ్డి, ఎకనామిక్స్ అద్యాపకులు డా. ఎం.గురుమోహన్‌రెడ్డి, పొలిటికల్ సైన్స్ అద్యాపకులు పీవీ సుబ్బారెడ్డి, వేంపల్లె డిగ్రీ కళాశాల అధ్యాపకులు బాలకొండ గంగాధర్‌లు మాట్లాడుతూ రేనాటి సూర్యచంద్రులు వాసికెక్కిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి త్యాగం, బుడ్డా వెంగళరెడ్డి దాతృత్వం మరిచిపోరాదన్నారు. కార్యక్రమంలో కళాశాల చరిత్ర విభాగ అధ్యాపకులు నాగవేణి, రవిశేఖర్‌రెడ్డి, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రాజు, దండా ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలన

తంబళ్లపల్లె నవంబర్ 5 ప్రభాతవార్త ః



మండలంలో మార్చ్‌లో జరిగే టెన్త్ పరీక్ష కేంద్రాలను బుధవారం అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ కొండూరు శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె ఎగ్జామ్స్ సెంటర్లు మోడల్ స్కూల్, జడ్పీ హైస్కూల్లో మౌలిక వసతులు, తరగతి గదులు, డెస్కులు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి తదితర అంశాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ లు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, ఎగ్జామ్ సెంటర్ల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, హేమంత్ కుమార్ మరియు డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ రవి పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమితో శివాలయాలలో దీపోత్సవం

ముద్దనూరు, నవంబర్ 05, ప్రభాతవార్త:

మండలంలోని శివాలయాలలో బుధవారం నాడు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం నుంచి స్వాములవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మహిళలు పెద్ద ఎత్తున ఆలయ పరిసరాలలో దీప కాంతులతో 365 దీప వత్తులతో స్వామివారికి దీపాలను వెలిగించారు. రాజు గురువాయుపల్లె, స్థానిక శివాలయం, ముద్దనూరు ఘాట్ రోడ్డు సమీపంలో ఉన్న మునయకోణలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు మరియు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## మొక్కల పెంపకంతో పర్యావరణ పరిక్షణ

పీలేరు, నవంబర్ 5 ప్రభాతవార్త:



మొక్కలు నాటుతున్న దృశ్యం

మొక్కల పెంపకంతో పర్యావరణాన్ని పరిరక్షించవచ్చునని ఫారెస్ట్ అధికారులు అన్నారు. బుధవారం కార్తీక వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్వో జయప్రసాదావు ఆదేశాల మేరకు మండలంలోని శ్రీ మద్దుండాల మల్లేశ్వరస్వామి ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యంతో అతివృష్టి, అనావృష్టి వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. విరివిగా మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిక్షించవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అమరనాథరెడ్డి, హరిబాబునాయుడు. వెంకటరమణ. వెంకటయ్యనాయుడు, చెంగల్రాయులు, ఫారెస్ట్ బీటు అధికారి శ్రీనివాసన్, సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్ బకాయిలు చెల్లించాలని రిలే దీక్షలు

ప్రొద్దుటూరు నవంబర్ 5 ప్రభాతవార్త



మున్సిపల్ ఎగ్జిబిషన్‌కు సంబంధించి కోటి రూపాయల బకాయిలను చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా దీక్ష శిబిరంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 40 రోజులు అవుతున్నప్పటికీ ఎగ్జిబిషన్ గుత్తేదారుడు సుమారు కోటి రూపాయల వరకు బకాయిలను చెల్లించలేదన్నారు. పూర్తిగా చెల్లించకపోయినా టిడిపి నాయకుల రుద్రంతో మున్సిపల్ కమిషనర్ ఎగ్జిబిషన్ ప్రారంభించుకునేందుకు అనుమతులు ఇవ్వడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు కోటి రూపాయలు బకాయిలను మున్సిపల్ ఖజానాలో జమ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఎగ్జిబిషన్ గుత్తేదారుడు కోటి రూపాయల బకాయిలను మున్సిపల్ ఖజానాకు జమ చేసేంతవరకు తాము నిరసన రిలే నిరాహార దీక్షలు చేపట్టామని తెలిపారు. ఎప్పుడైతే కోటి రూపాయలు చెల్లిస్తారో అప్పుడే దీక్షలు విరమిస్తామని ఆయన హెచ్చరించారు. తాము రిలే దీక్షలు చేపట్టిన నేపథ్యంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి భగ్నం చేసే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. దీక్ష శిబిరంలో తాను అసాంఘిక కార్యక్రమాలపై చేసిన వ్యాఖ్యలకు ఇప్పటికి తాను కట్టుబడి ఉన్నానని చెప్పుకొచ్చారు. ఈ నిరసన కార్యక్రమాలను చేపట్టిన దీక్ష శిబిరానికి వచ్చి వ్యక్తం చేసే ప్రయత్నం సరికాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైసిపి పాలనలోని బకాయిలను చెల్లించి దీక్షలు చేయండి

ప్రొద్దుటూరు నవంబర్ 5 ప్రభాతవార్త




గత వైసిపి పాలనలో ఎగ్జిబిషన్ నిర్వాహకులు పెట్టిన బకాయిలను మున్సిపల్ ఖజానాకు జమచేసి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి దీక్షలు చేపడితే బాగుంటుందని వాల్మీకి బోయ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నల్ల బోతుల నాగరాజు సూచించారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఎగ్జిబిషన్ పై కొత్త డ్రామా మొదలు పెట్టారని విమర్శించారు. గతంలో ఎగ్జిబిషన్కు ఉచిత ప్రవేశం పెట్టిన మాట వాస్తవమేనని కానీ ఆ ముసుగులో వినోద పరికరాలపై 100 పెంచి విక్రయించలేదని ప్రశ్నించారు. ప్రజలను దోపిడీ చేస్తున్నారని తాము విమర్శలు చేస్తే ఎగ్జిబిషన్‌లోకి తమను అధికార బలంతో అడుగు కూడా పెట్టనీయకుండా ఇంటికే పరిమితం చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎగ్జిబిషన్ కాలం పూర్తికాకుండానే కోటి రూపాయలు చెల్లించాలని దీక్షలు చేపట్టడం సరికాదన్నారు. ఎగ్జిబిషన్ వేలంపాట దక్కించుకున్న గుత్తేదారుడు మొత్తం నగదును ఎవరైనా చెల్లించాల్సిందేనని తెలిపారు ఇలాగే గతంలో వైసిపి పాలన 2019 24 వరకు ఉన్న వైసిపి నాయకులు మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టారన్నారు. ముందుగా ఆ బకాయిలను మున్సిపల్ ఆదాయానికి జమ చేసి దీక్షలు చేపడితే బాగుంటుందన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు ఈవి సుధాకర్ రెడ్డి చెన్నయ్య పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ కార్యాలయ ప్రారంభం

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 5 ప్రభాత వార్త

స్థానిక గోపవరం పంచాయతీలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల విద్యాశాఖ నూతన కార్యాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఎంఈఓ కార్యాలయాన్ని పూర్తి చేయలేదని టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే 53 లక్షలతో నిధులు కేటాయించి బిల్డింగ్ పూర్తి చేసి అధికారులకు విద్యార్థులకు అందుబాటులోకి తేవడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు సావిత్రమ్మ, శోభారాణి ఎమ్మెల్యేను దుశ్యాలువాతో, పూలదండలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని తిరిగి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, మాజీ మున్సిపల్ ఇన్చార్జి చైర్మన్ ముక్తియార్,టిడిపి పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్, టిడిపి మాజీ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, కాంట్రాక్టర్ తాటి శ్రీనివాస్ యాదవ్, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ రాజువారి వెంకటసుబ్బయ్య, మార్తల గురువిరెడ్డి,పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉక్కు మనిషికి ఘన నివాళి





**రాయచోటి నవంబర్ 5 ప్రభాతవార్త**

కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖకు చెందిన మై భారత్ కడప ఆధ్వర్యంలో బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో యూనిటీ మార్చ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. సందర్భంగా ఆయన సభను ఉద్దేశించి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి వల్లనే ఈరోజు అఖండ భారతదేశం ఐకమత్యంగా ఉందని తెలిపారు. మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకొని స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎన్ రమేష్ నాయుడు మాట్లాడుతూ సర్దార్ పటేల్ గారి అడుగు జాడల్లోనే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఆయన స్ఫూర్తితోనే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతదేశాన్నీ ఐక్యం చేసిందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ పిలుపుమేరకు ప్రతి జిల్లాలోని పాదయాత్రలు చేపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి యువత చే ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక కొత్తపేట బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పాదయాత్రను మంత్రి ప్రారంభించారు. నగరంలోని నేతాజీ కూడలి వద్ద మానవహారం చేసి విద్యార్థులందరూ దేశ భక్తి నినాదాలను చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన అధికారి బి. ప్రదీప్ కుమార్, గణాంకాధికారి ఎం సి బాబు రెడ్డి, వాలంటీర్ల సెలక్షన్ కమిటీ సభ్యులు నరేంద్ర రాజు, గజపతిరాజు, సురేంద్ర రెడ్డి, స్పోర్ట్స్ ఆఫీసర్ చంద్ర శేఖర్, ప్రేమానందం, వేంకటేశ్వర్లు, బాలాజీ, కుమార్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతి సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు





**బద్వేల్ అర్బన్ నవంబర్ 05 ప్రభాతవార్త :**

బద్వేల్ మున్సిపాలిటీ పరిధి చెన్నంపల్లి పరిధిలో వెలసిన శ్రీ పార్వతీ సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం తెల్లవారుజామునే స్వామి వారికి వివిధ రకాల ప్రత్యేక అభిషేకాలు, వివిధ రకాల పూజలను వైభవంగా నిర్వహించారు,పలువురు మహిళలు వేకువ జామునుండి భక్తిశ్రద్ధలతో స్వామివారి ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి ఆలయ ప్రదక్షిణాలు చేసి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు, స్వామివారిని దర్శించుకున్న భక్తులకు 11వ వార్డు ఇన్చార్జ్ వేముల సుబ్బరాజా సతీమణి వసుధ సౌమ్య శృతి అక్షర కుటుంబ సభ్యులు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు, స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు గుర్రాల బాలయ్య కుటుంబ సభ్యులు మరియు పలువురు కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు.

## కార్తీక పూజకు మంత్రి సతీమణి హరితమ్మ

**తంబళ్లపల్లె. నవంబర్ 5 ప్రభాతవార్త ః**



తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండ శివాలయంలో జరిగిన కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ ఈఓ మునిరాజ, మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ, ఉత్తమ రెడ్డి, టి.డి.పి నాయకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. హరితమ్మ మహాశివునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించి ఆలయ ప్రాంగణంలో మహిళలతో కలిసి నిరాడంబరంగా కార్తీక పౌర్ణమి నోమును భక్తిశ్రద్ధలతో నోచుకున్నారు.

## కార్తీక దీపాల వెలుగులో శివాలయాలు





**చిన్నమండెం నవంబర్ 05 ప్రభాతవార్త:**

మండలంలోని శివాలయాలు బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక దీపాల వెలుగులతో వెలిగి పోతున్నాయి. ఈ సందర్భంగా చిన్నమండెం మండల కేంద్రంలోని శివాలయంలో ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య హోమాలు నిర్వహించారు. స్వామికి అభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దయెత్తున మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు.కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు.భక్తి శ్రద్ధలతో చల్లంగా చూడు స్వామి అంటూ మొక్కుకున్నారు. రాత్రి 8 గంటలకు జ్వాలా ముకి దీపాన్ని వెలిగించారు.ఓం నమశివాయ అంటూ నినాదాలు చేశారు.

## వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



అఖండ జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

**మదనపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త**

పట్టణంలో కార్తీక పౌర్ణమి వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. భక్తులతో శివాలయాలు కళకళలాడాయి. ప్రధానంగా పట్టణంలో మడి కయ్యల శివాలయం, అనప గుట్ట శివాలయం, గోవర్ధనగిరి శ్రీకృష్ణ ఆలయం, అభయ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, సోమేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉదయం సాయంత్రం మహిళలు శివాలయాల్లో దీపారాధన చేసి పూజలు చేశారు. ఆలయాల ముందు పెద్ద ఎత్తున లక్షదీపారాధన చేశారు. అఖండ జ్యోతి ప్రజ్వలన వైభవంగా జరిగింది. హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## శివయ్యకు కార్తీక పౌర్ణమి దీపాల వెలుగులు

**దీపాలు వెలిగించి భక్తిని చాటుకున్న మహిళలు,**

**మైదుకూరు, నవంబర్ 05, ప్రభాతవార్త,:**



మండలంలోని బ్రహ్మంగారు కాలజ్ఞానంలో చెప్పిన ముక్కొండపైన వెలసిన ముక్కంటి మల్లేశ్వరుడు, పట్టణ మున్సిపాలిటీలో పాతూరులో శివాలయం, ఇతర చోట వెలసిన శివయ్యకు శివలింగాలు ఉన్నచోట కార్తీక పౌర్ణమి సందర్భంగా పెద్ద ఎత్తున దీపాలు వెలిగించి మహిళలు తమ భక్తిని చాటుకున్నారు. అంతేకాకుండా కార్తీక మాసంలో ప్రతి రోజు హిందూ బంధువులందరూ ప్రతి ఇంటి నందు దీపాలు వెలిగిస్తూ కార్తీక మాసం నెల అంతా ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు, శివాలయాలు సందర్శించి భక్తితో పూజ కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు. అంతటి పవిత్రమైన తిప్ప పైన ఉన్న శివయ్యకు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈరోజు దీపాలు వెలిగించడం జరిగింది. ఈ శివయ్యకు గతంలో ఎన్టీఆర్ హయాంలో జరిగిన తెలుగు గంగ కాలువ కాంట్రాక్టర్ శివయ్యకు గుడి కట్టించాల్సిన సమయంలో కొన్ని అడ్డంకులు ఏర్పడి అలాగే చుట్టూ గోడలతో నిలిచిపోయింది. ఆ అవకాశం ఇప్పుడు మళ్లీ సిక్స్ గ్రీన్ హైవే ఫీల్డ్ రోడ్డు కాంట్రాక్టర్ పనులు జరగడంతో వాళ్లు కూడా చుట్టుపక్కల గ్రామాల వారిని పలకరించి గుడి కట్టాలని అందరూ అనుకున్న మళ్లీ ఎందుకో ఆలోచనలతో పూర్తిగా ఆచరణ సాధ్యం కావడానికి సమయం పట్టేలా ఉంది. ఏది ఏమైనా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గుడిని నిర్మించాలని సంకల్పంతో ఉన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలో చేరిన మైనార్టీలు



**రాయచోటి నవంబర్ 5 ప్రభావార్త**

మండపల్లి కుటుంబంతో మైనార్టీలకు విడదీయలేని బంధం అని తమ తండ్రి బంధం అనిస్వర్గీయ మాజీ ఎమ్మెల్యే మండిపల్లి నాగిరెడ్డి హయాం నుండి కూడా మైనార్టీలు తమ కుటుంబానికి అందిస్తున్న ఆదరణ వర్ణించలేదని కొనియాడారు. బుధవారం మంత్రి సోదరుడు లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి. రాయచోటి పట్టణం దాదాసాహెబ్ వీధిలో భాష ఆధ్వర్యంలో సుమారు 50 మైనార్టీ కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వీరికి టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న స్థానిక మున్సిపాలిటీ ఎన్నికల్లో టీడీపీకి పూర్వ వైభవం వచ్చేలా ప్రతి ఒక్కరు కష్టపడాలని పిలుపు నిచ్చారు. చేరిన వారిలో రాంతుల్లా, మొద్దీన్, గౌస్‌పీర్, జిలన్, జామషీర్, జునైద్, శుహబ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలీ, గాజుల ఖాదర్ భాష,హెల్మెట్ నిసార్, సురేంద్ర, పాలకొండ్రాయుడూ,ఆసుపత్రి కమిటీ సభ్యులు షేక్ ఖాదర్ భాష, అతావుల్లా, గని,పాన్ మస్తాన్,ముస్తాక్ అహమ్మద్ టిడిపి నేతలు పాల్గొన్నారు.

## సకల పాప హరణం ...కార్తీక దీపోత్సవం

**అత్తిరాల, ఊటుకూరులో వైభవంగా జ్వాలాతోరణం**

**రాజంపేట, నవంబర్5 ప్రభాతవార్త**



కార్తీక మాసంలో అత్యంత పవిత్రంగా భావించే కార్తీక పౌర్ణమి వేడుకలు రాజంపేట పరిసరాల్లో బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ప్రముఖ పుణ్యక్షేత్రం అత్తిరాలలో జ్వాలాతోరణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ముఖ ద్వారంపై జ్వాల తోరణాలు ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం జ్వాలా తోరణాలు వెలిగించారు. భక్తుల శివ నామ స్మరణం మధ్య జ్వాలాతోరణం భక్తిశ్రద్ధలతో జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. రాజంపేట రామలింగేశ్వర ఆలయంలో కూడా జ్వాలా తోరణం వేడుకలు పెద్ద ఎత్తున జరిగాయి. భక్తులు ఆలయానికి పోటెత్తారు. అలాగే భక్త కన్నప్ప జన్మస్థలి ఊటుకూరు నాగలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు జ్వాలాతోర్న వేడుకలకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తాళ్లపాక సిద్దేశ్వర స్వామి ఆలయంలో కూడా వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని స్థానిక అమ్మవారి శాలలో ఉదయం సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు, రాత్రి శివపార్వతుల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

## కొనసాగుతున్న కోటి సంతకాల కార్యక్రమం



**బద్వేలు అర్బన్, నవంబర్ 5 ,ప్రభాతవార్త**

బద్వేల్ మున్సిపాలిటి 19 వ వార్డు విద్యా నగర్ పరిధిలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమం కొనసాగించారు. వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం బుధవారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వము కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మన పార్టీ చేపట్టిన "కోటి సంతకాల సేకరణ కార్యక్రమం" డీ.సి. గోవిందరెడ్డి ,బద్వేల్ ఎమ్మెల్యే సుధ లు సూచనల మేరకు పట్టణాధ్యక్షులు సుందర రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ , వార్డు ఇంచార్జి ఎద్రగొల్ల గోపాలస్వామి వైఎస్ఆర్‌పీ జిల్లా కార్యదర్శి మరియు 15,16,17,19 వార్డుల అబ్జర్వర్ తోటా నాగేశ్వరరావు , బూత్ కన్వీనర్ మరియు బీసీ వింగ్ జనరల్ సెక్రటరీ యలగాల సంటయ్య, బుర్రి రాజా, రైల్వే కాంట్రాక్టర్ పల్లె సుబ్బారెడ్డి, శివ రామకృష్ణయ్య, రాజారెడ్డి, జయరామయ్య, రమణయ్య, చంద్ర, .పెంచలయ్య, హరి, వెంకటసుబ్బయ్య, సుబ్బయ్య, వెంకటసుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రామికులకు ఈ కేవైసీ చేయించాలి

**దువ్వూరు, నవంబర్ 05, ప్రభాతవార్త:**

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న శ్రామికులకు నిర్ణిత కాలంలో ఈ కేవైసీ పూర్తి చేయించాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభా భవన్‌లో ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026-27వ సంవత్సరానికి సంబంధించి పనులను గుర్తించి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. వాటికి గ్రామస్తులు సభ ద్వారా ఆమోదించాలన్నారు. అలాగే పండ్లతోటల పెంపకానికి లబ్ధిదారుల గుర్తింపు కొరకు ఇంటింటి సర్వే చేయాలన్నారు. ఈ సమీక్షలో ఏపీఓ లక్ష్మీనారాయణ, ఈసీ ఇందిరా ప్రియాంక పాల్గొన్నారు.

## స్వామిత్ర పనులు పూర్తి : డిపిఓ




అధికారులతో మాట్లాడుతున్న డిపిఓ రాధమ్మ

**పీలేరు, నవంబర్ 5 ప్రభాతవార్త :**

అన్నమయ్య జిల్లాలో 286 పంచాయతీలను తొలి విడతలో స్వామిత్రలో ఎంపిక చేసి ఇప్పటి వరకు 197 పంచాయతీల్లో క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని జిల్లా పంచాయతీల అధికారి రాదమ్మ అన్నారు. బుదవారం పీలేరు మండలం బోడుమల్లువారిపల్లెలోని సంపద కేంద్రాన్ని డీపీవో పరిశీలించి మేజరు పంచాయతీగా ఉన్న పీలేరు కార్యాలయంలో అభివృద్ధి పనులను సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పంచాయతీల్లోని గ్రామ పరిసరాలలో నిర్మించిన ఇళ్లకు యాజమాన్య హక్కు పత్రాలు ఇచ్చేందుకు ఉద్దేశించిన స్వామిత్ర పథకంలో 95 పంచాయతీల్లో ఇళ్ల కొలతలను, సరిహద్దులను గుర్తించి వాటిని ఆన్లైన్లో నమోదు చేశామన్నారు. మిగిలిన పంచాయతీల్లో ఈనెలాఖరుకు జియో ట్యాగ్ పూర్తి చేస్తామని రాధమ్మ చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో గ్రామసభ నిర్వహించి క్షేత్రస్థాయిలో సేకరించిన ఇళ్ల కొలతలు, సరిహద్దులను అందరికి వివరిస్తారని తెలిపారు. ఇళ్ల వివరాలు కొలతల సేకరణలో ఏవైనా తప్పులున్నట్లయితే ఇళ్ల యజమానులు సభలో తెలిపితే 21 రోజుల్లో వాటిని సరిదిద్ది 13వ నోటిఫికేషన్ ఇచ్చి ప్రతి ఇంటి యజమానికి ఇంటి హక్కుపత్రం మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. జిల్లాలోని 501 పంచాయతీల్లో ఈయేడాదికి ఇళ్ల పన్నులు రూ. 17.64కోట్లు వసూలు కావాల్సి ఉందని ఇప్పటి వరకు కేవలం రూ.34 లక్షలు మాత్రమే వసూలయ్యిందని మొత్తం పన్నులు డిసెంబరు ఆఖరుకు వసూలు చేయాలని సిబ్బందిని ఆదేశించానన్నారు. పన్నులు వసూళ్లు కేవలం డిజిటల్ రూపంలో చేయాలని మాన్యువల్ గా వసూలు చేయరాదని డీపీవో స్పష్టం చేశారు. ఆమె వెంట మదనపల్లె డీఎల్పీవో మురళి పీలేరు ఈవో బ్రంహ్మానంద రెడ్డి, దొడ్డిపల్లె కార్యదర్శి రిజకతుల్లా ఉన్నారు.

## అథ్లెటిక్స్ మీట్ లోసత్తా చాటిన లిఖిత్

**మదనపల్లెక్రైమ్, నవంబర్ 5 ప్రభాతవార్త.**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్ మీట్ పోటీల్లో మదనపల్లి ఈశ్వరమ్మ కాలనీ ఉన్నత పాఠశాల విద్యార్థి లిఖిత్ రాజ్ నాయక్ సత్తా చాటాడు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మీట్లు లిఖిత్రాజ్ నాయక్ 200 మీటర్ల పరుగు పందెం ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 7వ తేదీన శ్రీకాకుళం లో జరుగబోవు స్టేట్ లెవెల్ అథ్లెటికీ మీటికు వెళుచున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురునాథం, పిడి ఉమామహేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయ బందము లిఖిత రాజ్ నాయక్‌ను అభినందించారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై మంత్రికి వినతిపత్రం



మంత్రి మండిపల్లిని కలిసిన ఉపాధ్యాయులు

**పీలేరు, నవంబర్ 5 ప్రభాతవార్త :**

చిన్నమండెం మండలానికి చెందిన రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా మంత్రిని గజమాలతో సన్మానించి, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. నాయకులు మంత్రి దృష్టికి పాఠశాలలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, పిఎఫ్ సమస్యలు, టెట్ అర్హత, పాత డీఎస్సీ అభ్యర్థుల సమస్యలు వంటి అంశాలను తీసుకువచ్చారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరాజు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పి.వి. రమణ, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, డి.సి.ఈ.బి కార్యదర్శి తాడిపర్తి గంగాధర్, హెచ్.ఎం అసోసియేషన్ జిల్లా ఆర్థిక కార్యదర్శి వై.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆది చెన్నకేశవ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

**బద్వేల్ అర్బన్ నవంబర్ 05 ప్రభాతవార్త**



కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆది చెన్నకేశవ స్వామి ఆలయంలో బుధవారం తెల్లవారుజాము నుండే స్వామి వారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు, పలువురు భక్తులు తెల్లవారుజాము నుండి చన్నీటి స్నానాలు ఆచరించి ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి స్వామివారికి పసుపు కుంకం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు స్వామివారిని దర్శించుకున్నారు, తెల్లవారుజామునందు చన్నీటి స్నానాలు ఆచరించి ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి స్వామి వారికి పసుపు కుంకం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు, స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పంగా చెన్న కృష్ణారెడ్డి శ్రీకాంత్ రెడ్డి తో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు

**సిద్ధవటం నవంబర్5 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన సిద్ధవటం పెన్నా నదిలో వేకువ జామున నుండి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పుణ్య స్నానాలు ఆచరించి భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలు వదిలారు. సిద్ధవటేశ్వర ఆలయం వెళ్లి అర్చనలు రుద్రాభిషేకం పూజలు, చేసుకున్నారు నీలకంఠేశ్వర, బాలబ్రహ్మేంద్రస్వామి కపర్దీశ్వర స్వామి కోన నిత్యపూజస్వామి కోన ఆలయాలు శివనామ స్మరణతో మార్మోగినవి సిద్ధవటేశ్వర స్వామి ఆలయము నందు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగినది. కనుములోపల్లి వద్ద ఉన్న నీలకంఠేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రామస్వామి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి గణపతి పూజ, పుణ్యాహవాచనం, కంకణ ధార, జీలకర బెల్లం, మాంగల్య ధారణ, బ్రహ్మ ముళ్ళు, వంటి పూజా కార్యక్రమాలు చేసి శివపార్వతులకు వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య, కళ్యాణం వైభవంగా జరిగినది కళ్యాణం తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరన్నారు ఆలయ ట్రస్ట్ అధినేత బాబు భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



## మండల స్థాయి ప్రథమ స్థానంలో విద్యార్థులు



**బద్వేలు అర్బన్ ,నవంబర్ 5 ప్రభాతవార్త**

జన విజ్ఞాన వేదిక బద్వేల్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్షలు విషయం తెలిసిందే. ఆ పరీక్షలో 16 పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అయితే గోపవరం మండల స్థాయిలో ప్రథమ స్థానమును సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. పరీక్షల యందు విద్యార్థులు 1.పి.మనోజ్ (బి.వి. ఆర్.నగర్.బద్వేల్) 2.పి.పావని (ఉప్పత్తివారిపల్లి) 3.వి మనోజ్ఞ (ఆంజనేయ నగర్, బద్వేల్)ఈ ముగ్గురు విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ స్థానమును పొందినందులకు పాఠశాల ప్రిన్సిపాల్ కాకా సుబ్రమణ్యం యాదవ్, గౌరవ సలహాదారుడు రామ్మోహన్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎం. మల్లికార్జున, ఎస్కే. కరీంబాషా, ఐ.కిరణ్ కుమార్ పి.మార్టినాదాస్, సి.మోనిక, వై.రాధా, సి.సురేంద్ర, డి.గురుబాబు మొదలగువారు విద్యార్థులను అభినందించడం జరిగినది. ఈ విజయానికి కారకులైన విద్యార్థులను ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం యాదవ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## స్కూల్ గేమ్స్ జిల్లా స్క్వాష్ జట్ల ఎంపిక



**మదనపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త**

మదనపల్లి రూరల్ మండలం చిన్న చిన్నతిప్ప సముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అండర్ 14 ,17, 19 ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్లను ఎంపిక చేశారని స్కూల్ గేమ్స్ కార్యదర్శి నాగరాజ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ స్క్వాష్ పోటీలను ప్రారంభించారు. క్రీడలు పట్ల విద్యార్థులు ఆసక్తి కలిగి ఉండాలని కోరారు. జిల్లా నలుమూల నుండి విచ్చేసిన క్రీడాకారులలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేశారు ఎంపికైన జట్ల వివరాలు అండర్ 14 బాలురు శశాంక్ రెడ్డి, హర్షవర్ధన, ప్రేమ్ సాయి రెడ్డి, వైష్ణవ కుమార్, నిర్లిద్ రణధీర్, స్టాండ్ బైలుగా జ్యోతిష్ , యశ్వంత్ రెడ్డి అండర్ 14 బాలికలు ఖ్యాతి రెడ్డి ,మేఘన, రాధిక, చైత్ర, శ్రీ తేజ, స్టాండ్ బైగా శృతి ఎంపికయ్యారు.

**అండర్ 17 బాలురు:** చంద్రు, విక్రమాదిత్య, ఈశ్వర్, రెడ్డి హరీష్, నిశాంత్ స్టాండ్ బైలుగా హర్షద్ ఖాన్, అయాన్ లు ఎంపికయ్యారు.అండర్ 17 బాలికలు అమృత రెడ్డి, తనుశ్రీ ,మోక్షిత, తేజశ్రీ ,శృతి స్టాండ్ బై గా ప్రేరణ లు ఎంపికినారు.

**అండర్ 19 బాలురు:** ఎం సురేష్, సాహిద్, బావాజాన్, పఠాన్ మహమ్మద్ సయ్యద్, కార్తీక్ స్టాండ్ బైలుగా హరిప్రసాద్, రామ్ ఎంపికయ్యారు.

**అండర్ 19 బాలికలు:** లక్ష్మీ ప్రియ నిహారిక నికిత శ్రీలక్ష్మి లాస్య స్టాండ్ బైగా మహతి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వర లక్ష్మి, సుధాకర్, ఇందిరా, లత, నరేష్‌లు పాల్గొన్నారు.

## ఆలయాలను సందర్శించిన డి.ఎస్.పి

**మదనపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త**

పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ పెరిగిన కారణంగా మదనపల్లెలోని మడికయ్యల శివాలయాన్ని బుధవారం డి.ఎస్.పి మహేంద్ర సందర్శించారు. ఇందులో భాగంగా భక్తుల కోసం ఏర్పాటుచేసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే యోగ భోగేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ముందుగా ఆలయ ఈవో, చైర్మన్ కొప్పల వెంకటరమణ, మాజీ చైర్మన్ రాయచోటి శశి కుమార్ లు స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు విశ్వేశ్వర ప్రసాద్ వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వల్లి, దేవసేన, సుబ్రమణ్య స్వామిని దర్శించుకున్నారు.అర్చకులు మురళి స్వామి వారికి తీర్థ, ప్రసాదాలు అందజేశారు. డి.ఎస్.పి తోపాటు తాలూకా సిఐ కళా వెంకటరమణ, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాల వద్ద ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు.



ఆలయాన్ని సందర్శించిన డి.ఎస్.పి


వార్త



రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

| కడప జిల్లా | అన్నమయ్య జిల్లా |
|---|---|
| లింగాల, కమలాపురం, యర్రగుంట్ల, పోరుమామిళ్ల, బద్వేలు రూరల్, కొండాపురం, నందలూరు, ఓబులవారిపల్లె, రరైల్వేకోడూరు | రామాపురం, వీరబల్లి, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, మొలకలచెరువు, చక్రాయపేట, బి.కొత్తకోట |

ఇంటర్వ్యూ తేది : 06.11.2025

మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086